178వ అధ్యాయం

# ١٧٨ - بَابُ اسْتِحْبَابِ ابْتِدَاءِ الْقَادِمِ بِالْمَسْجِدِ الَّذِي فِي جِوَارِهِ وَصَلَاتِهِ فِيهِ رَكْعَتَيْنِ

# ప్రయాణం నుంచి తిరిగొచ్చేవారు, ముందుగా తమ ఇంటికి దగ్గర్లో ఉన్న మస్జిద్‌కు వెళ్ళి రెండు రకాతుల నమాజ్ చేసుకోవటం అభిలషణీయం

٩٨٨ - عن كعبِ بنِ مالكٍ رَضِيَ اللهُ عنهُ أنَّ رسولَ اللهِ ﷺ كانَ إذا قَدِمَ مِنْ سَفَرٍ بَدَأَ بالمَسْجِدِ فَرَكَعَ فِيهِ رَكْعَتَيْنِ. متفقٌ عليه.

988. హజ్రత్ కాబ్ బిన్ మాలిక్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ప్రయాణం నుండి తిరిగొచ్చినప్పుడు ముందుగా మస్జిద్‌కు వెళ్ళి రెండు రకాతుల నమాజ్ చేసేవారు. *(బుఖారీ - ముస్లిం)*

*(సహీహ్ బుఖారీలోని జిహాద్ ప్రకరణం, సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

ప్రయాణం నుండి క్షేమంగా, సురక్షితంగా ఇంటికి తిరిగి వచ్చినందుకు కృతజ్ఞతగా దైవసన్నిధికి వెళ్ళి స్వచ్ఛందంగా రెండు రకాతుల నమాజ్ చేయటం అభిలషణీయం. ప్రయాణం నుండి క్షేమంగా తిరిగి వచ్చినప్పుడు మనిషి సహజంగానే సంతోషిస్తాడు. సంతోష సమయాల్లో, ఆనంద ఘడియల్లో దైవానికి కృతజ్ఞతలు తెలుపుకోవటం, ఆయన ఘనతను, గొప్పదనాన్ని చాటడం విశ్వాసుల లక్షణం కదా!